1. సరవినంబరవీధి – సంజ కెంజాయలు – మురువుఁజూపె – ప్రభువా – దొరము నీ ముఖకాంతి – కిరణ జాలము మాపై – నెఱపరమ్ము ॥దినము॥
2. కటికి చీఁకటులు ది – క్తటములఁ గలిపియు – తృటములైన – నీ చెం – గట నున్న నెట్టి సం – కటమేని మమ్ముఁ – దాఁకుటకు జంకు ॥దినము॥
3. తలఁపువలనను నోటి – పలుకువలనను జెనఁటి – పనులవల్ల – మేము –వలచి చేసిన పాప – ముల నెల్ల క్షమియింపు – మ లఘుక్షాంతి ॥దినము॥
4. ముమ్మరమ్మగు శోధ – నమ్ములపై విజ – యమ్మునొంద – నీ ది నమ్ము మాకు సామ – ర్థ్య మ్మొసఁగితివి వంద – నమ్ము దేవ ॥దినము॥
5. ఈ దినము మాకు స – మ్మోదంబుతో నిచ్చి – యాదుకొన్న – వరమౌ – నీ దివ్యదానముల – కై దేవ! మా కృత – జ్ఞతను గొమ్ము ॥దినము॥
6. అలసిన మా దేహ – ములకు వలసిన నిదురఁ – గలుగఁజేసి – నీదూ – తల హస్తములలో మ – మ్ములను దాఁచుము భద్ర – ముగను దేవ ॥దినము॥
7. అరుణోదయమునని –న్నర్చించు కొఱకు నీ – కరము సాఁచి – మమ్ము – త్వరగా మేల్కొల్పుము – స్వాస్థ్య ప్రదాతవై – పరమదేవ ॥దినము॥
8. దాత వీవె లోక – త్రాత వీవె మాకు – నేత వీవె – యేసు – నీతి సూర్యుండవి – ఖ్యాతి మహిమలు నీకె – కలుగుఁగాక ॥దినము॥

– దాసరి మోజెస్

## 52 సాయంతన ప్రార్థన

రా – శంకరాభరణము తా – ఆది

1. ఆకాశంబు భూమియు – అంతట చీకటి యాయెను= ప్రాకెడు చీకటి సమయమున – ప్రార్థన చేతుము మా దేవా ॥
2. చక్కని చుక్కలు మింటను –చక్కగా మమ్మునుజూడగ = ప్రక్కకు రావె వేగముగా – ప్రభువా గావుము గావుము నీ నీడన్ ॥
3. చిన్న చిన్న పక్షులు – చిన్న చిన్న పూవులు = ఎన్నో ఎన్నో జీవులు – నిన్నే గొలిచి నిద్రించున్ ॥
4. చిన్ని చిన్ని పాపలు – చిన్ని చిన్ని పడకలలో = చిన్ని కన్నులు మూయంగా – చెన్నుగ యేసూగావుమా ॥



5. నేలను బోయెడి బండ్లలో – నీటను బోయెడి ఓడలలో = గాలి విమానంబులలోన – కావుము దేవప్రయాణికులన్ ॥
6. రాత్రిలో నీదు దూతలు – రమ్యంబైన రెక్కలతో = చిత్రంబుగ మమ్మును గ్రమ్మన్ – నిద్రించెదము మాదేవా ॥
7. తెల్లవారుజామున – తెలివొంది మే మందరము = మెల్లగలేచి నుతియింపన్ – మేల్కొల్పుము నా ప్రియతండ్రి ॥
8. జనక తనయా శుద్ధాత్మా – జయము మహిమ స్తోత్రములు = అనిశము నీకే చెల్లునుగా – అనిశము చెల్లును నీ కామెన్ ॥

– ఏ. చార్లెస్ కిన్సింగర్

## 53 సాయంతన ప్రార్థన

రా – కాంభోజి తా – ఆది

ఈ సాయంకాలమున – యేసు ప్రభో వేఁడెదము = నీ సుదయారస మొల్క – నిత్యంబు మముఁగావు ॥మీ॥

1. చెడ్డ కలల్ రాకుండ – నడ్డగించుమి ప్రభో = బిడ్డలము రాత్రిలో – భీతి బాపుము తండ్రీ ॥యీ॥
2. దుష్టుండౌ శోధకునిఁ – ద్రొక్కుటకు బలమిమ్ము = భ్రష్టత్వమున మేము – పడకుండఁ గాపాడు ॥మీ॥
3. నీ యేక పుత్రుండౌ – శ్రీ యేసు నామమున = సాయం ప్రార్థన లెల్ల – సరగ నాలించుమా ॥యీ॥
4. జనక సుత శుద్ధాత్మ – ఘనదేవా స్తుతియింతుం = అనిశము జీవించిరా – జ్యంబుఁ జేయు మామేన్ ॥ఈ॥

– మల్లెల దావీదు

## 54 *Sun of my soul, Thou Saviour dear*

1. నా యేసూ, ఆత్మ సూర్యుఁడా
నీవున్న రాత్రి కమ్మదు
నా యాత్మలో నీ విప్పుడు
వసించి పాయకుండుమీ.

2. నేను నిద్రించు వేళలో
నాకు నభయ మియ్యుము
నే లేచి పనిచేయఁగా
నా యొద్ద నుండు రక్షకా.